
ప్రభుత్వ డిగ్రి కళాశాల, టెక్కలి
NAAC-'B' Grade


HALL-3
vivo V21
Jan 10, 2022, 15:40

# మెరిసిన బాలికల జట్టు

● నెట్‌బాల్‌లో సిక్కోలుకు తృతీయ స్థానం

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్రస్థాయి జూనియర్స్ నెట్ బాల్ పోటీల్లో శ్రీకాకుళం బాలికల జట్టు మెరిసింది. కర్నూలు జిల్లా డీఎస్‌ఏ స్టేడియం వేదికగా ఈనెల ఎనిమిది నుంచి పదో తేదీ వరకు జరిగిన ఏపీ రాష్ట్ర జూనియర్స్ (అండర్–19) బాలబాలికల నెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోరులో మూడో స్థానంలో నిలిచింది. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి చేతుల మీదుగా ట్రోఫీతోపాటు పతకాలు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. జిల్లా జట్టుకు కోచ్, మేనేజర్లగా బి.సత్యనారాయణ, రమణ, అజయ్, సీతయ్య వ్యవహరించారు. కాగా జిల్లా క్రీడాకారుల రాణింపుపై జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.వైకుంఠరావు, ప్రధాన కార్యదర్శి బాడాన నారాయణరావు, కార్యనిర్వాహక కార్యదర్శి కె.రఘునాథరావు, ఒలింపిక్ సంఘ జిల్లా కార్యదర్శి పి.సుందరరావు, పీఈటీ సంఘ జిల్లా నాయకులు ఎంవీ రమణ, ఎం.సాంబమూర్తి, వై.పోలినాయుడు, బీవీ రమణ హర్షం వ్యక్తం చేశారు.



**శాప్ చైర్మన్ నుంచి ట్రోఫీ అందుకుంటున్న బాలికల జట్టు**


vivo V21


vivo V21 · Satya..143
Jan 10, 2022, 17:52